క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

రఘునాథపాలెం: మండలంలోని రాంక్యాతండాలో రూ.35 లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టన్ను సీసీ రోడ్లు నిర్మాణ పనులకు జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటిస్తూనే త్వరగా పూర్తిచేయాలని సూచించారు. మట్టిరోడ్లు లేని గ్రామాలుగా మార్చడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాలలో మన ఊరు – మన బడిలో భాగంగా చేపట్టిన పనులు, ఉపాధి హామీ నర్సరీని ఆమె పరిశీలించారు. సర్పంచ్ ధరావత్ అమాలి, మార్కెట్ వైస్ చైర్మన్ షేక్ అఫ్జల్, హెచ్ఎం జయరాజు, పంచాయతీ కార్యదర్శి గాంధీతో పాటు మాలోతు సంతు, గుగులోత్ శ్రీనివాస్, గుగులోత్ కోటేష్, సోందుపాషా, కేలోతు సరిత, జాటోత్ బాబు, ధరావత్ తారాచంద్, జాటోతు లచ్చు తదితరులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

నేలకొండపల్లి: గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ యచ్చా సైదేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 26న ఖమ్మంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా 20వ మహాసభను నిర్వహిస్తున్నామని, గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి మహాసభలు వేదిక కానున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యచరణకు జరిగే మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ ప్లీనరీలో నాయకులు

కూసుమంచి: ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాల్లో పాలేరు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావుతో పాటు డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి, పోటు లెనిన్, రామసహాయం మాధవీరెడ్డి, నాగండ్ల శ్రీనివాస్ తదితరులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.

బియ్యం వితరణ



వితరణ అందజేస్తున్న విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని విన్‌ఫీల్డ్ పాఠశాల విద్యార్థులు మై పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఖమ్మం వారికి సుమారు 5 క్వింటాళ్ల బియ్యాన్ని శనివారం వితరణగా అందించినట్లు పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ పాఠశాల విద్యార్థులకు విలువలతో కూడిన విద్య, సామాజిక అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా దోసెడు బియ్యం తీసుకురండి– ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చండి అనే కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు తెచ్చిన బియ్యాన్ని ఆర్గనైజేషన్‌కు అందించామన్నారు.

ఆటో పల్టీ.. ఒకరికి తీవ్ర గాయాలు

కామేపల్లి(కారేపల్లి): మండల పరిధిలోని కెప్టెన్ బంజర స్టేజీ సమీపంలో ఆటో పల్టీ కొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కెప్టెన్‌బంజరకు చెందిన చిన్నవలీ ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుంచి కెప్టెన్‌బంజర వెళ్తుండగా ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో వలీకి తీవ్రగాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉచిత వసతితో శిక్షణ ఇవ్వడమే కాక ఉద్యోగావకాశాలు కల్పించనునుందని తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ ఫర్ నర్సెస్ ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్.సైదులు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 93914 63834 నంబర్‌లో లేదా జిల్లా కేంద్రంలోని సుందర్ టాకీస్ సమీపాన ఉన్న తమ ఇన్‌స్టిట్యూట్‌లో సంప్రదించాలని తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	వినరో భాగ్యము విష్ణుకథ
సాయిరాం	కోనసీమ థగ్స్
ఆదిత్య	సెల్ఫీ
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	మిరపకాయ్

\- ఖమ్మం గాంధీచౌక్

ఔరా.. జూబ్లీపుర పార్కు



జూబ్లీపురలోని మహ్మద్ రజబ్ అలీ పార్కు ముఖద్వారం

ఆకట్టుకుంటున్న నిర్మాణాలు
- చిన్నారులకు ఆటవస్తువులు, పెద్దలకు ఓపెన్ జిమ్
- 46వ డివిజన్‌లో రెండు కిలోమీటర్లు వీడీఎఫ్ రోడ్లు

సండే స్పెషల్

ఖమ్మంమయూరిసెంటర్: గుంతలు, ఇరుకుగా ఉన్న రోడ్లు, డ్రెయినేజీలతో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతాలు 46వ డివిజన్‌లోని జూబ్లీపుర, సారథినగర్. చిన్నవర్షం పడినా ఆ ప్రాంతాల వాసులు ఎన్నో అవస్థలు పడేవారు. ఈ ప్రాంతం అభివృద్ధి సాధ్యమేనా అనే ప్రశ్న తలెత్తేది. కానీ గోళ్లపాడు ఛానల్ అభివృద్ధికి బీజం పడడం, అనంతరం డివిజన్‌లో రోడ్ల ఆధునీకీకరణ పనులు చేపట్టడంతో 46వ డివిజన్‌లో జూబ్లీపుర, సారథినగర్ ప్రాంతాల స్వరూపం ఒక్కసారిగా మారింది. ఏ చిన్న గల్లీ చూసినా సీసీ రోడ్లు, డ్రెయిన్లు, గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణతో కొత్త సొబగులు అద్దుకుంది.

రెండు కిలోమీటర్ల మేర వీడీఎఫ్ రోడ్లు..
నగరంలో ఇటీవల కాలంలో నిర్మించిన సీసీ రోడ్లలో వీడీఎఫ్ రోడ్లది ప్రత్యేకత. మహానగరాల్లో నిర్మించిన విధంగా ఖమ్మం నగరంలో ప్రతీ డివిజన్‌లో కొన్ని రోడ్లను వ్యాక్యూమ్ డీ వాటర్డ్ ఫ్లోరింగ్ రోడ్లు (వీడీఎఫ్) నిర్మించారు. ఈ వీడీఎఫ్ రోడ్లను 46వ డివిజన్‌లో రెండు కిలోమీటర్ల మేర నిర్మించడం.. ఇరుకుగా ఉన్న పలు రోడ్లను విశాలంగా విస్తరించడంతో డివిజన్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆకర్షణీయంగా పార్కు, ఓపెన్ జిమ్..
46వ డివిజన్‌లో గోళ్లపాడు ఛానల్ ఆధునికీకరణలో భాగంగా కాల్వపై కేఎంసీ ఆధ్వర్యంలో పార్కు ఏర్పాటు చేశారు. మహ్మద్ రజబ్ అలీ పేరుతో ఏర్పాటు చేసిన ఈ పార్కు ఇప్పుడు డివిజన్‌కే ఆకర్షణీయంగా మారింది. చిన్నారులు, పెద్దలను ఆకట్టుకునేలా పార్కు నిర్మించగా.. ఇరువైపుల పెద్ద వృక్షాల మొదళ్ల ఆకారాలు, వాటిపై జంతువుల బొమ్మలు.. పార్కులోకి అడుగు పెట్టగానే పచ్చికతో లాన్, కూర్చుని విశ్రాంతి తీసుకునేందుకు బల్లలను నిర్మించారు. గేటుకు ఎదురుగా ఫౌంటెన్, మధ్యలో చేపల బొమ్మను పెట్టడంతో అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక పార్కులో ఆటవస్తువులను ఏర్పాటు చేయడంతో చుట్టు ప్రక్కల ఉన్న చిన్నారులు పార్కులో సందడిగా గడుపుతున్నారు. కొంచెం లోపలకు వెళ్లగానే పెద్దల కోసం ఓపెన్ జిమ్ కూడా సిద్ధమైంది.

ప్రజావసరాలకు అనుగుణంగా..



ప్రజల అవసరాలకు అనుగుణంగా డివిజన్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మంత్రి అజయ్‌కుమార్ చొరవతో డివిజన్‌లో రోడ్లు, డ్రెయిన్లను ఆధునీకరించుకోగలిగాం. గోళ్లపాడు ఛానల్ పనులు పూర్తి కావడంతో పార్కు, ఓపెన్ జిమ్ అందుబాటులోకి వచ్చాయి.
– కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, కార్పొరేటర్, 46వ డివిజన్

ఊహించలేదు..



డివిజన్ ఇంతలా మారుతుందని, ఇక్కడ ఇంత అభివృద్ధి చూస్తామని కల కనలేదు. నాలుగైదు సంవత్సరాల క్రితం చూసిన వారు ఇప్పుడు ఇక్కడ చూస్తే డివిజన్ స్వరూపం మారి కనిపిస్తుంది. ఏ సందు చూసినా సీసీ రోడ్లు, డ్రెయిన్లతో కళకళలాడుతున్నాయి.
– శనిగరం ఉప్పలయ్య, డివిజన్ వాసి

అందరికీ అనువుగా..



చిన్నారులు, పెద్దలు ఆహ్లాదంగా గడిపేలా రజబ్ అలీ పార్కును తీర్చిదిద్దారు. ఉదయం, సాయంత్రం వేళ పార్కులో సేదతీరేలా ఏర్పాట్లు ఉన్నాయి. చిన్నారులకు ఆటపరికరాలు, పెద్దలు వ్యాయామానికి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది.
– దేవర వెంకన్న, డివిజన్ వాసి


పార్కులో ఆడుకుంటున్న చిన్నారులు


సిద్ధంగా ఉన్న ఓపెన్ జిమ్


డివిజన్‌లో నిర్మించిన వీడీఎఫ్ రోడ్డు


చేపల బొమ్మతో తీర్చిదిద్దిన ఫౌంటెన్

రేపటి నుంచి రైతులకు శిక్షణ

రఘునాథపాలెం: ఖమ్మం జిల్లా ఉద్యానవనశాఖ (సెరికల్చర్), ఖమ్మం డివిజన్ ఆత్మ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నుంచి మూడు రోజులు మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ భూక్యా లక్ష్మణ్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు శిక్షణ కార్యక్రమం సోమవారం నుంచి మార్చి 1 వరకు శిక్షణ సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం డివిజన్ ఆత్మ కమిటీ సభ్యులందరూ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గుడిసెలు తొలగింపు

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురంలో కొంత మంది కొంతకాలంగా గుడిసెలు వేసుకొని నివాసముంటుండగా గుడిసెలను శనివారం అధికారులు పోలీసుల సహకారంతో కూల్చివేశారు. గుడిసెలు వేసుకున్న స్థలాన్ని రూరల్ ఏసీపీ కార్యాలయ నిర్మాణానికి రెవెన్యూ అధికారులు కేటాయించారు. దీంతో స్థలాన్ని చదును చేసేందుకు అడ్డుగా ఉన్న గుడిసెలను అధికారులు తొలగించారు.

గుడిసెలు తొలగించడం సరికాదు..
మండలంలోని సత్యనారాయణపురంలో పేదల గుడిసెలను అధికారులు తొలగించడం దారుణమని, తక్షణమే గుడిసెల తొలగింపు ఆపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన సీపీఐ నాయకులతో కలిసి తొలగించిన గుడిసెల ప్రాంతాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, శివరామకృష్ణ, రామయ్య పాల్గొన్నారు.

కూల్చివేయడం దారుణం..
సత్యనారాయణపురంలో పేదలు వేసుకొన్న గుడిసెలను రెవెన్యూ అధికారులు కూల్చివేయడం హేయమైన చర్య అని సీపీఎం మండల కార్యదర్శి నండ్ర. ప్రసాద్ తెలిపారు. అసైన్డ్ భూమిని కొంతమంది పేదలు 70 నుండి వంద గజాల చొప్పున తీసుకొని మూడేళ్ల క్రితం గుడిసెలు నిర్మించుకుంటే, అకస్మాత్తుగా ఇలా అధికారులు పోలీస్ బలగాలతో కూల్చివేయడం దారుణమన్నారు.

నైపుణ్యాలు వెలికి తీసేందుకే సైన్స్ ప్రదర్శనలు


ప్రదర్శనలు తిలకిస్తున్న ఏడీఎస్పీ సుభాష్‌చంద్రబోస్, డైరెక్టర్ శ్రీవిద్య

ఖమ్మం సహకారనగర్: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకే సైన్స్ ప్రదర్శనలు దోహదపడతాయని అదనపు డీసీపీ సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శనివారం శ్రీ చైతన్య పాఠశాలల ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్‌హాలులో సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించటం ద్వారా వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ.. ప్రదర్శనలు భావితరాలకు ఉపయోగపడేలా, నూతన విషయాల పట్ల అవగాహన కల్పించటం ద్వారానే అద్భుతమైన ప్రదర్శనలు తయారు చేశారన్నారు. ఈ మేరకు విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీజీఎం చేతన్ మాదుర్, ప్రిన్సిపాల్స్ శర్మ, మురళీ మోహన్, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డీన్స్ కేవీఆర్, విష్ణు, పృథ్వీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రి సమస్యలపై దృష్టి సారించండి

నేలకొండపల్లి: స్థానిక వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలపై దృష్టి సారించాలని ఖమ్మం ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లును ప్రజాప్రతినిధులు కోరారు. ఖమ్మంలోని తన చాంబర్‌లో సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, ఉప సర్పంచ్ లక్కం కొండలులు కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందించారు. వైద్యులు లేక ప్రజలకు మెరుగైన వైద్యం అందటం లేదని వివరించారు. ప్రజలు పలుమార్లు ఆందోళనలు చేసిన పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల్లో ఆస్పత్రిలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సూపరింటెండెంట్ చెప్పినట్లు తెలిపారు.

హోమ పూజలు

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం గ్రామంలో శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా శనివారం హోమ పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు యాగశాలలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అర్చకులు బుర్ర సుందరకుమార చార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలి

ఖమ్మంమామిళ్లగూడెం: పెరిగిన దామాషా ప్రకారం ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలుచేయాలని మాదిగ హక్కుల దండోరా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ అన్నారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 27, 28 తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శంకర్, నరేష్, కోటేశ్వరరావు, వీరస్వామి, శ్రీను పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్‌పై శనివారం సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా వక్త రాజశేఖర్ మాట్లాడుతూ... విద్యార్థులకు కావాల్సింది మార్కులు కాదని, లక్ష్యం ముఖ్యమన్నారు. అనంతరం వక్తలను సన్మానించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, మోహన్‌రావు సుధీర్, సిహెచ్.వెంకటేశ్వర్లు, ఇందిర, విద్యా ప్రవీణ, రామ కుమారస్వామి పాల్గొన్నారు.

'ప్రియదర్శిని'లో వర్క్‌షాప్


మాట్లాడుతున్న డైరెక్టర్ కిషోర్‌కుమార్

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో శనివారం బీటెక్ విద్యార్థినిలకు ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఐఓటీపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన కెర్నల్ మాస్టర్స్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బి.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.. ఫీల్డ్‌లో ఉద్యోగం ఎలా సంపాదించాలి, ఉద్యోగం సాధించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవడం ఎలా అనే అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ కె. నవీన్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్, అధ్యాపకులు రమేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి


రక్తదానం చేస్తున్న ప్రిన్సిపాల్ కిరణ్

ఖమ్మంరూరల్: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని డేర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ దరిపల్లి కిరణ్ అన్నారు. శనివారం మండలంలోని వరంగల్‌క్రాస్‌డో గల అవేర్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి అనంతరం రక్తదానం చేశారు. అవేర్ సంస్థ ప్రతినిధి కోటిరెడ్డి, రవీంద్ర, లాలు, ప్రసన్నకుమారి, వీరాచారి, డాక్టర కె.అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులను సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: ఉపాధి హామీ పథకం పనులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జమలారెడ్డి సూచించారు. మండలంలోని సుర్దేపల్లిలో నర్సరీని శనివారం సందర్శించారు. అనంతరం ఉపాధి పథకం కూలీలకు అవగాహన సదస్సును నిర్వహించారు. నర్సరీలో మొక్కలను సంరక్షించాలన్నారు. సర్పంచ్ తోళ్ల వెంకటేశ్వర్లు, ఈజీఎస్ ఈసీ శేషగిరిరావు, టెక్నికల్ అసిస్టెంట్ గోపి, పంచాయతీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

ఏపీజీవీబీ ఉద్యోగులకు ఆటల పోటీలు

ఖమ్మంగాంధీచౌక్: ఏపీజీవీబీ ఖమ్మం రీజియన్ ఉద్యోగులకు శనివారం క్రికెట్, చెస్, క్యారమ్స్, షటిల్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాంకు రీజియన్ మేనేజర్ విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గించడం కోసం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. చీఫ్ మేనేజర్ ఎన్.ప్రకాశంతో పాటు అధికారులు, ఉద్యోగులు సంతోష్‌కుమార్, వై.రవి, సీతారాములు, చంద్రశేఖర్, గోపరాజు, కోటయ్య, సిద్ధు, సత్యనారాయణ, రాజు కార్తీక్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన


శివాలయంలో పూజలు చేస్తున్న పొంగులేటి

ఖమ్మం మయూరిసెంటర్/ తిరుమలాయపాలెం: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఖమ్మం నగరంలో శనివారం పర్యటించారు. ఈసందర్భంగా పలువురి వివాహ వేడుకలతో పాటు ఇళ్లలో జరిగిన శుభకార్యాలకు హాజరైన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఖమ్మం ఫోక్ టీవీ ఆధ్వర్యాన ప్రముఖ రచయిత వెంకట కృష్ణారెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై రాసిన పాటను ఆవిష్కరించారు. ఇంకా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు, కాకరవాయి, ముజాహిదిపురం గ్రామాల్లో కూడా పర్యటించిన పొంగులేటి సుబ్లేడులోని శ్రీమలింగేశ్వరస్వామి ఆలయం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. ఈకార్యక్రమాల్లో నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మియాభాయ్, తిరుమలరావు, రామసహాయం నరేష్‌రెడ్డి, భూక్యా చంద్రు, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, రామ్మూర్తి, ఆరిఫ్, గుర్రం సత్యనారాయణ, పండిట్, గోపి, రాజశేఖర్ యాదవ్, కిశోర్, బీ.వీ.చారి, వెంకటేష్ యాదవ్, నాగరాజు, చావా శివరామకృష్ణ రామసహాయం నరేష్‌రెడ్డి బత్తుల రవికుమార్, గుగ్గిళ్ల అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు


మాట్లాడుతున్న ఉప్పల శారద

ఖమ్మం మామిళ్లగూడెం: బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణలోని మహిళలకు రక్షణ కరువైందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఉప్పలశారద అన్నారు. శనివారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలపై దాడులు, వేధింపులు అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. ప్రతీరోజు మహిళలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాకతీయ మెడికల్ కళాశాలలో గిరిజన విద్యార్థిని ప్రీతిపై సహచర విద్యార్థుల వేధింపుల కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, లక్ష్మీనారాయణగుప్త, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డా అరుణ, అనిత పాల్గొన్నారు.

ఏఓకు వినతి

ఖమ్మం సహకారనగర్: గిరిజన వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు కలెక్టరేట్ ఏఓ కారుమంచి శ్రీనివాసరావుకు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, లక్ష్మణ్, కరుణ్, శ్రీకాంత్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లు నిండితేనే బడిలో చేర్పించుకోవాలి

ఖమ్మం సహకారనగర్: ఐదేళ్లు నిండిన పిల్లల్ని మాత్రమే బడిలో చేర్చుకోవాలని, జాతీయ విద్యా విధానం 2020ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావులు శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ, దేశంలో ఉన్న భిన్నత్వాన్ని రూపుమాపే విధంగానూ, రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చే విధంగానూ ఉన్న ఎన్ఈపీ- 2020 తిరస్కరించాలన్నారు. మూడేళ్ల పిల్లలకు ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలన్నారు.

రాష్ట్రాన్ని దోచుకుంటున్న సీఎం కేసీఆర్

కూసుమంచి: సీఎం కేసీఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ ఆరోపించారు. శనివారం పాలేరులో నిర్వహించిన ప్రజాఘోషా బీజేపీ భరోసా పేరున నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ సీఎం కుటుంబం రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని, తెలంగాణా తల్లి వారి చేతుల్లో బంధీ అయిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు బజ్జూరి మల్లారెడ్డి, నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, మంద రాజశేఖర్, మట్టి రాములు, నరేష్, దాసరి వెంకటేశ్వర్లు, శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభ్యాస దీపికలు అందజేత


కూసుమంచి: అభ్యాస దీపికలను అందజేస్తున్న ఎంఈఓ రామాచారి

కూసుమంచి: రాష్ట ప్రభుత్వంతో పంపిణీ చేసిన అభ్యాస దీపికలను మండలంలోని ఉన్నత పాఠశాలల, కస్తూర్బా బాలికా విద్యాలయం విద్యార్థులకు శనివారం ఎంఈఓ బీవీ రామాచారి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: పదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కరదీపికలను ఖమ్మం అర్బన్ ఎంఈఓ శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా నగరంలోని రిక్కాబజార్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం కేజీబీవీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికలను మండల విద్యాశాఖ అధికారి బివి.రామాచారి పంపిణీ చేశారు. అభ్యాసన దీపికలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ఎర్రగడ్డ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు.


ఖమ్మం సహకారనగర్‌లో..


తిరుమలాయపాలెంలో..

చెరువు కలుషితంతో చేపల మృత్యువాత


మృతి చెందిన చేపలతో మత్స్యకారులు, నాయకులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని కొత్తగూడెం–ధ్వంసలాపురం పెద్ద చెరువులో నీరు కలుషిత మవుతుండడంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వెలువడుతున్న మురుగునీరు, వ్యర్థాలు ఈ చెరువులో కలుస్తుండడంతో నీరు కలుషితమవుతోందని వారు చెబుతున్నారు. దీంతో నాలుగు రోజులుగా చేపలు మృత్యువాత పడుతుండగా శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు పగడాల మల్లేష్, పెద్ద చెరువు సొసైటీ అధ్యక్షుడు ముద్రబోయిన అప్పారావు మాట్లాడుతూ.. చెరువులో మురుగునీరు కలవకుండా చూడడంతో పాటు శిఖం భూములను ఆక్రమణ నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. చేపలు చనిపోవడంతో నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, తెలంగాణ ముదిరాజ్ మహాసభల బాధ్యులు పోతురాజు వెంకటేశ్వర్లు, రావుల హన్మంతరావు, నాగటి శేషయ్య, పగడాల శ్రీనివాసరావు, చాగంటి శ్రీనివాసరావు, కోలా వెంకయ్య, అమరారపు ఉపేందర్, ప్రతాపపు రామనాథం తదితరులు పాల్గొన్నారు.